మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.



## లండన్‌లో ప్రవాసాంధ్రులకు క్రీడల పోటీలు




లండన్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (టీఏఎల్) ఆధ్వర్యంలో స్థానికంగాగల తెలుగువారికి మొదటిసారిగా క్రీడా పోటీలు నిర్వహించారు. శాతాకాలం సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో వందలాదిగా తెలుగువారు పాల్గొని సందడి చేశారు. ఈ మేరకు జనవరి 28న స్థానిక చెస్ అకాడమీ సౌజన్యంతో చెస్ పోటీలు నిర్వహించారు. విశ్వనాథన్, ఆనంద్, హంపి, హరికృష్ణ పేర్లతో నాలుగు విభాగాలు ఏర్పాటు చేయగా పోటీలకు హాజరైన క్రీడాకారుల నుంచి జూనియర్స్ విభాగంలో చేతన, సీనియర్స్ విభాగంలో రాజశేఖర్‌లు విజేతలుగా నిలిచారు.

అనంతరం తెలుగు చెస్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు టీఏఎల్ చైర్మన్ శ్రీధర్ వనమ్ వెల్లడించారు. టీఏఎల్ సభ్యులు సంజయ్ భీరాజు, రాజేశ్, కృష్ణ, సుధాకర్‌లు పోటీలను పర్యవేక్షించారు. మళ్లీ జనవరి 29న 32 డ బుల్స్ జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ పోటీలు జరిపారు. కృష్ణ, తిల్లు జంట విజేతగా నిలిచింది. విజేతలందరికీ టీఏఎల్ చైర్మన్‌తోపాటు వైస్ చైర్మన్ మహేశ్ చదలవాడ, వ్యవస్థాపక ప్రెసిడెంట్, సలహాదారు అయిన డాక్టర్ రాములులు ట్రోఫీలు బహుకరించారు. ఈ ఉత్సవాలు నిర్వహించి తామంతటినీ ఒక్కదగ్గరికి తీసుకువచ్చినందుకు పలువురు తెలుగువారు నిర్వాహకులను అభినందించారు.

**More Headlines**

| | |
|---|---|
| ▪ 'టైమ్' ముఖచిత్రంపై ఇండో-అమెరికన్ | ▪ టాలెంట్ సెర్చ్ ఫైనల్లో ఇండో-అమెరికన్లు |
| ▪ ఉద్యోగావకాశాలపై భారత్-అమెరికా ఒప్పందం | ▪ 'జాతి వివక్షతో అడ్మిషన్ నిరాకరణ' |
| ▪ ఢిల్లీ వ్యాపారుల చేతిలో మోసపోయిన ఎన్నారై వ్యాపారి | ▪ ఎన్నారైల శ్రేయస్సు కోసం అంతర్జాతీయ సదస్సు |
| ▪ ఎన్నారై మహిళ హత్య | ▪ భారతీయ పర్యాటకులపై ఒమన్ కన్ను |
| ▪ కన్నడ భాషలో ప్రవాసాంధ్ర చైతన్యం | ▪ గల్ఫ్ బాధితుడు భారత్ వచ్చేందుకు మార్గం సుగమం |
| ▪ అమెరికాలో ఘనంగా భారత గణతంత్ర వేడుకలు | ▪ బంగారు భవిష్యత్‌కు భారత్‌తో బాసట |
| ▪ బళ్లారి విద్యార్థినికి అమెరికా అవార్డు | ▪ భారత సంతతి దంపతుల హత్య |
| ▪ వడ్డీ రేట్లు సవరించిన ఇండియన్ బ్యాంక్ | ▪ ఎన్నారై భార్య ఆత్మహత్య |
| ▪ ఖర్గేకు 'ప్రైడ్ ఆఫ్ ఇండియా' అవార్డు | ▪ టెక్సాస్ వర్సిటీలో గాంధీజీ వర్ధంతి |
| ▪ నార్వేకు అనురూప్ సోదరుడు | ▪ అమెరికాలో 'మసాలా' అధ్యయనం |

1 2 3

Back to Listing Page

(0) Comments so far

### కామెంట్స్

Post Your Comments:

Submit

e-paper
click to download

Download సాక్షి Toolbar

%%CACHEBUSTER%%

ఉద్యోగ అవకాశాలు

Digital Marketing:
To Advertise in the site
Contact No:+91 9603462716
digitalmarketing@sakshi.com

Home | News | Business | Sports | Cinema | Blogs | Gallery
About Us
Entire Contents © 2008 Sakshi
Contact Us